స్కెచ్

# గుడిగంటలు

బాబు మంచు పట్టిన ముద్ద గులాబీల వంక చూస్తున్నాడు....

మనసంతా వికలంగా వుంది...

హృదయంలో ఆవేదన...గుండెల్లో ఆక్రందన...నీరయి బరువెక్కినయ్.... కనుగొలకుల్లో ఒలికిపోతున్నాయి.

చుట్టూ చూచాడు బాబు...ఎవరూ అవుపించ లేదు....

అన్నిటికంటె ఎత్తుగా.... అరచేతిమందాన ....అరవిచ్చి...విరితావులు వెదజిలికే గొబ్బంగి రాణిపై బడిందతని చూపు...

అదయితే బావుండు ననుకున్నాడు...

గబ గబ కొమ్మల్ని వంచాడు...

బుల్లి చేతుల్తో దాని తొడిమను విరువ బోయాడు....

... చురుక్కున చేతినిండా ముళ్ళు గిచుకొన్నాయి.

ఎక్కడో చప్పుడయినట్టయింది...

బాబు వెనక్కి తిరిగి చూచాడు...

గుండెలు గతుక్కు మన్నాయి...!

కాడిమాను అవధానులు...!!

...గుండ్రని బొర్ర...గుండ్రాటి కంటె ముమువు తేలిన బట్ట నెత్తి...నెత్తిపై గాలిలో ఎగిరే చిప్పిర జుట్టు... జారిన పంచె... తిరుమ రంకెలు...

... రొప్పుకొంటూ...రొజుకొంటూ తన వైపే వస్తున్నాడు...!

కాడిమాను అవధానులంటే బాబుకు చచ్చే భయం...!

ఒకసారి యిలానే వస్తే చెప్పుపుచ్చుకొని గూబ గుయ్ మనేలా లెంపకాయ వేశాడు.... అతని ఐదువేళ్ళు బాబు చెక్కిలిమీద చుయ్ మని పొంగినాయ్....అప్పుడు అమ్మ కూడా ఏడ్చింది... కాడిమాను అవధానులను టిక్కతిరిగేలా తిట్టింది.

మరిప్పుడు అమ్మకు బాబు భయంలేదుగా...!

బాబు భయంతో వణికిపోయాడు...

చెట్టు వదిలి ఒక గంతులో పిట్టగోడదూకి పారిపోయాడు... "దేవుడి కిచ్చే పూలక్కూడా ఏవిటే...ఈయన!" అనుకొంటూ...

గుళ్ళో నుండి సన్న సన్నగా బాజా భజంత్రీలు వినవస్తున్నాయి.

బాబు హృదయంలో అలజడి రేగింది....

తను త్వరగా వెళ్ళాలి...!

లోకమాత దర్శనం చేసుకోవాలి...

అమ్మను గూర్చి ప్రార్థించాలి...

తను ప్రార్థిస్తే అమ్మ తప్పక బ్రతుకుతుంది!

బాబు గుడివైపు పరుగు తీశాడు...

ఆలయ ప్రాంగణం సందడి సందడిగావుంది.. జనం బారులు తీరి వున్నారు. అర్చకుడికి హడావిడి హెచ్చింది...

బాబు చొరవచేసుకొని ముందు బారులో ఇరుక్కోబోయాడు... కాని... ఎవరో...భయంకరుడు!... చెవి నులిపి బయటకు గెంటాడు...

బాబు గుడ్ల నీళ్ళు గుక్కుకొన్నాడు... చెవి సరిచేసుకుంటూ బయట స్తంభాన్ని ఆనజేసుకుని నిల్చున్నాడు....

గుడిలో జనంసందడి పెరుగుతోంది. బయట వుంటే లాభం లేదనుకున్నాడు బాబు.. ఆలయంలోకి వెళ్ళాడు....

ఆలయం మధ్యలో తూర్పు వైపున నందికేశ్వర విగ్రహం వుంది.... విగ్రహాని కెదురుగ గర్భగుడి... గుడిలోపల లోకేశ్వరుడు... విశ్వజనని. వెనుకభాగంలో తెల్లని పాలరాతి శివలింగం...చాలా ఎత్తుగా వుంటుంది....(దాన్ని గూర్చి కథలు బోలెడు....!)

ఆలయానికి వెలుపల నలుమూలల చిన్న చిన్న గదుల్లో నల్లరాతి శివలింగాలు... నిగనిగ లాడుతూంటాయి....

బాబు నందికేశ్వరుడి మూపురం మీద చేయివేసి... కుడిచేత్తో మోర నిమురుతూ...పూజ చేసే వాళ్ళ వంక చూస్తున్నాడు...

...ఒత్తిడి తగ్గగానే తనూ పోవాలి...

అమ్మనుగూర్చి దేవుణ్ణి ప్రార్థించాలి...

దేవుడికి మొక్కుకుంటే అనుకున్నది జరుగుతుందని అమ్మ చెప్పింది....

తను ప్రార్థిస్తే అమ్మ బ్రతుకుతుంది! దేవుడు కరుణిస్తాడు...

డాక్టరు చెప్పిందంతా నిజం కావాలనిలేదుగా! అతను బ్రతుకుతారన్న వాళ్ళు యెందరు చావలేదు!...

బాబు ముఖంమీద ఆశారేఖలు లీలగా అలుముకొన్నాయి...

జనం తండలు తండలుగా వస్తున్నారు.

అందరినీ పరీక్షగా చూస్తున్నాడు బాబు...

...కాళ్ళకి హవాయి చెప్పులు...నెత్తికి దొరల టోపీ...ఒళ్ళంతా అవుపించే రేయాను చొక్కా తొడుక్కొని....కడిగిన కుదుంలా....దొరబాబు బిడ్డలా...వాళ్ళ నాన్న చేయి పట్టుకొని వచ్చే విశ్వేశ్వరం మేస్టారబ్బాయి....తనకేసి నవ్వుకొంటూ పోతున్నాడు...

బాబుకు అభిమానం ముంచుకు వచ్చింది...

తనవంక చూచుకొన్నాడు....

కాళ్ళకుచెప్పులు లేవు...దువ్వగొట్టుకునితెల్లగా మారినయి...

చొక్కాలన్నీ చిరిగిపోయినయ్! తన బక్కపల్చటి శరీరం...చొక్కా కంతలుగుండా లోకాన్ని తొంగిచూస్తోంది....

అమ్మ కాయిలా పడినప్పటినుండి తల చిర్రెత్తిపోయింది... వెంట్రుకలన్నీ రాగి కంటె ఎర్రగా మారినయి...

స్నానం చేసి ఎంతోకాలమైంది.... ఒంటినిండా ఉప్పుచారలు బొమ్మలు గీస్తున్నాయ్...

ఫరవాలేదనుకున్నాడు బాబు...

అమ్మకు బాగయ్యాక తనకు మంచి బట్టలు కొంటుంది... తనూ స్నానం చేస్తాడు...

సరీగ్గా...అలాగే అమ్మ చేయిపట్టుకొని తనూ వస్తాడు!...

అమ్మ బ్రతుకుతుంది...!

అమ్మకు బావున్నప్పుడు...కోతలప్పుడు... అమ్మకూడా దేవుణ్ణి మొక్కింది...

దేవుడంటే అమ్మకెంతో ప్రేమ...! కొబ్బరి చిప్పలు...పప్పు బెల్లాలు... పెట్టుతుంది...గుళ్ళో అగరువత్తులు గూడ ఇస్తుంది...!

అమ్మ అంటే దేవుడికి కూడా ప్రేమ ఉండి వుండాలి...

అమ్మ బ్రతుకుతుంది...

బాబు అరచేత్తో నంది వీపు మెత్తగా నిమిరాడు....

...ఎవరో ఓ ముత్తయిదువ... పళ్ళెరంలో పేరుడు నెయ్యి...కుంకుమ భరణి...కొబ్బరి కాయలు పెట్టుకొని తనవైపే వస్తోంది.

ఆమెలో మాతృత్వం అతనికి లీలగా స్ఫురించింది.

ఆమె గబ గబా వచ్చింది....

అతనివైపే!...

రెక్క పట్టుకుంది....!

బాబుకేం అర్థం కాలేదు....

బలవంతంగా నందికి దూరంగా వడలాగింది...! !

బాబు బిత్తరపోయాడు... ఏమీ మాటాడలేదు... "నేను వాళ్ల బాబును గాదుగా" అనుకొన్నాడు....

ఆమె కుంకుమను నంది వీపుపై చిలుకుతుంటే చూస్తూ ప్రక్కనేవున్న రాతి స్తంభాని కానుకొన్నాడు....

జనం వస్తున్నారు....కాలం గడిచిపోతోంది.. బాబు హృదయంలో తొందర ఎక్కువయింది...

అమ్మ కెలా వుందో...!

బాబు అందరినీ చూస్తున్నాడు..

"ఉషారేఖ"

అందరి చేతుల్లో ఏవేవో వున్నాయి... కొబ్బరి కాయలు...కుంకుమ బుడ్డులు...పూలగుత్తులు.. చిల్లరకామకలు... ముడుపు పిడతలు... ఏవేవో..!

తన దగ్గర ఏమి లేవు...!

బాబు తలవంచుకొన్నాడు... కాలి బొటన

## గుడి గంటలు

వ్రేలితో నేలను నొక్కి పట్టాడు.


దేవుడి కేం ఇయ్యకపోతే ఎలా...? వీళ్లంతా ఏవేవో ఇస్తున్నారు... వీళ్లంటేనే దేవుడికి ప్రేమ!

అసలు అందుకనే వాళ్లకు బోలెడు డబ్బు లిస్తుంటాడు...

లేకపోతే... వాళ్ల కివన్నీ ఎక్కడివి? తనకు లేవుగా...!

ఒక్క పువ్వు తెద్దామన్నా కాడిమాను అవధా


'ఆయనను మెప్పించుట అంత సులభంకాదు...'



బొంబాయి 16, మహీమ్‌లో డి 8. యూనియన్ హౌస్‌యందున్న శ్రీమతి ఆర్.ఆర్. ప్రభు ఇలా చెప్పుచున్నది:
'ఆయనకేదీ మెప్పులేదు. ఇంక బట్టల సందర్భంలోనా...!' 'ఇప్పుడు ఆయన బట్టలన్నిటినీ సన్‌లైట్‌తో ఉతుకు తున్నాను...ఆయనకూ నాకూ పరమానందం! సన్‌లైట్ సమృద్ధిగా నురగనిస్తుంది, ఉతికే పని నాకెంతో సులభం! 'నేను ఉతికేవన్నీ తెల్లగాను, కాంతిగాను ... పరిశుభ్రంగా వుంటాయి!' నాకుసన్‌లైట్ తప్ప మరేదీ నచ్చదు!'

బట్టలను శుభ్రంగా ఉతుకుటకు శుద్ధమైన, సౌమ్యమగు సన్‌లైట్ వంటిదింకేదీ లేదని గృహిణులు తెలుసుకున్నారు. మీరు కూడా గ్రహింతురు.

# సన్‌లైట్

మీ బట్టలకు వరప్రసాదం!




హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

S.30-X52 TL

నులు తరిమి తరిమి కొట్టాడు....

బాబుకు కనుగొలకుల్లో నీరు నిలిచింది....
దేవుడికి తనంటే ప్రేమ ఉండదు...,
తన ప్రార్థన వినడు...
అమ్మ బ్రతుకదు....! !
బాబు గుండెలు బావురు మన్నాయి...
తనూ దేవుడికేమయినా యివ్వాలి... ఎలా గయినా ఏదో ఒకటి సంపాదించాలి...
చుట్టూ చూచాడు....
కాడిమాను అవధానుల కొడుకు...

వెండి పళ్లెరంలో ఎర్రని గులాబీలు పెట్టుకొని వస్తున్నాడు... అతని వెనుక దూరంగా వాళ్ల అమ్మ వుంది....

బాబు కళ్లు అన్నిటికంటె పెద్దగా... అరచేతి మందంగా వున్న రాణి పువ్వుమీద పడ్డాయి...

అదొక్కటి తన కివ్వగూడదా....!
బాబు గబగబా అతనివైపు నడిచాడు!..
రాణిపువ్వు తన కిమ్మన్నాడు....
వాడు యివ్వనని మారాం చేశాడు...
బాబు దాన్ని లాక్కుని పరువు తీశాడు....

కాడిమాను అవధానుల కొడుకు పళ్లెంనేలకు గిరాటు వేశాడు..... క్రిందబడి గిలగిల తన్నుకొంటూ ఏడ్చాడు....

వాళ్ల అమ్మ వచ్చింది... బాబు పని పట్టించా లనుకొంది... పరుగెత్తి వాణ్ని పట్టుకొమ్మని కేక వేసింది... పళ్లెరంలో మ్రొక్కుబడి కానుక తీసుకుపోతున్నాడని అభూతకల్పనలు చేసింది...

బాబు ఆగాడు... వాళ్లకు దగ్గరగా వచ్చాడు గడగడ వణికిపోతూ... డబ్బు సంగతి తనకు తెలీదన్నాడు....

ఎవరూ నమ్మలేదు....

పూజకు వచ్చిన భక్తులందరూ బాబు మీద చేయిచేసుకున్నారు...!

బాబుకు ఒళ్లంతా కాయలు కాచింది... వెక్కి వెక్కి ఏడ్చుకొంటూ గుడి మెట్లమీద నీరసంగా కూలబడ్డాడు...వాళ్లందరినీ భగవంతుడే చూస్తు న్నాడులే అనుకొన్నాడు....

అమ్మ జ్ఞాపకం వచ్చింది!
గుండెలు బ్రద్దలయ్యేలా ఏడ్చాడు...
కడుపు తరుక్కుపోయేలా ఏడ్చాడు...
ఎంతోసేపు ఏడ్చాడు....

ఏడ్చి...ఏడ్చి...మెట్లమీద ఆలయం నీడలో నిద్రపోయాడు...

నిద్రలో పీడకల....
అమ్మ చచ్చిపోయింది....!
స్నానం చేయించి తెల్లగుడ్డల్లో చుట్టారు...
బాబు ఇంటిమొత్తు వానుకొని మట్టి అరుగు మీద చతికిలా బడ్డాడు....

రెండు కాళ్ల మధ్య తలకాయ పెట్టుకొని కుమిలి కుమిలి ఏడ్చాడు....

...కాటిలో చితిని పేర్చారు...
అమ్మను చితిమీద పెట్టారు...



వయ్యారి భామ  శిల్పం—ఎ. ఎల్. కాంతారావు (సికిందరాబాద్)

తలవైపుగా నిప్పు అంటించారు....
చిటపట శబ్దం...!
చితి భగ్గున మండుతూంది...
అమ్మ కాలిపోతుంది....! ఇక కనుపించదు...
బాబు చిన్న హృదయంలో దుఃఖం వెల్లువలై పారింది....

ఆవేశంతో "అమ్మా...!" అని గావుకేక పెట్టాడు....

బాబును ఎవరో తట్టి లేపినట్టయింది...
లేచి కూర్చున్నాడు....
అమ్మ పోయే వుంటుంది...!
బావురుమని ఏడ్చాడు...! బాబు.
ఆలయంలోకి వెళ్లాడు.... ఎవ్వరూ లేరు...
గర్భ గుడిలోకి వెళ్లాడు... అర్చకుడు కానుకలు లెక్కబెట్టుకుంటున్నాడు....

లోకమాత పాదాల్ని ముద్దుపెట్టుకొన్నాడు బాబు...అమ్మ....నాన్న.... లేని అనాథుణ్ణని వాపోయాడు... తన చల్లని చేతిక్రింద కాపాడ మని ప్రార్థించాడు.... కన్నీటితో ఆమె పాదాల్ని కడిగాడు....

మహేశ్వరుని చెంత తప్పుచేశానని లెంపలు వేసుకున్నాడు... వీళ్లంతా తనను కొట్టారని దీనంగా చెప్పుకున్నాడు...

మలి సంధ్య... ఆరాధన సమయమయింది.
అర్చకుడు లెక్క ముగించుకొని లోపలికి వచ్చాడు...

బాబు ముఖంనిండా ఇంకిపోయిన కన్నీటి చారల్ని చొక్కాతో తుడుచుకొంటూ బయటికి నడిచాడు.

అర్చకుడు శంఖం పూరించాడు...
బాబు గుడి గడప దాటాడు...
గుడి గంటలు గణగణ మ్రోగినయ్....
బాబుకేమిటో స్ఫురించింది...
సంతోషంతో ఎగిరి గంతువేశాడు... ★